తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
బుధవారం 14 ఫిబ్రవరి 2024 పేజీలు 8





## టీయుడబ్ల్యుజే ఐజేయు డైరీ ఆవిష్కరణ

- జర్నలిస్టుల సమస్యలను పరిస్కరిస్తాము
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజే) యూనియన్ డైరీని మంగళవారం నిజామాబాద్ కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ ఆవిష్కరించారు. డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ యూనియన్ పూర్వాపరాలు, ప్రస్తుత స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు అక్రిడిటేషన్ కార్డు సమస్యతో పాటు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నిర్మాణంపై కలెక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. దీంతో స్పందించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ అర్ అండ్ బి అధికారులతో మాట్లాడారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయింపు, టెండర్ వివరాలను వెంటనే తెలపాలని, నిధులను పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అక్రిడిటేషన్ను సమస్యను పరిష్కరిస్తామని, జూన్ లో రేనివల్ కాకపోతే అదే నెలలో సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏదైనా నిబంధనల మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి టి. అరవింద్ బాలాజీ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు గంగాదాస్, జిల్లా కోశాధికారి సిరిగాధ ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రమోద్ గౌడ్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి శేఖర్, జావిద్, నందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పీ.ఎం విశ్వకర్మ పథకంపై అవగాహనను పెంపొందించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:** చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన(పథకం) పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతానికి చెందిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పీ.ఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఎంఎస్ఎంఈ(మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్), జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ పథకం ఉద్దేశ్యాలు,



మిగతా 2లో..

## జిల్లపల్లి ఫారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ.



**కోటగిరి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి,** పోతంగల్ మండలంలోని జిల్లపల్లి ఫారం గ్రామంలో పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గ్రామం స్పెషల్ అధికారి ఎంఈఓ

మిగతా 2లో..

## ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: జిల్లా జడ్జి వెల్లడి

**నిజామాబాదుఅర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:** 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2024 అవగాహన కార్యక్రమములో భాగంగా నేడు జిల్లాలోని మేఘన ఇన్సిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో ఓరల్ అండ్ మ్యాక్సో ఫేషియల్ సర్జరీ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ హాస్పటల్ నుండి ఏర్పాటు చేయబడిన ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీ అవగాహణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీమతి సునీత కుంచాల గారు మరియు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగెనవార్, ఐ.పి.యస్., గారు హాజరు అయి జండా ఊపి ర్యాలీ



ప్రారంభించడం జరిగింది. ఇట్టి ర్యాలీ ప్రభుత్వ హస్పటల్ నుండి ప్రారంభమై ఆర్.టి.సి బస్టాండ్ తిలక్ గార్డెన్ రైల్వే స్టేషన్ - ఎన్.టి.ఆర్ చౌరస్తా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అలాంటి యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి మంచి భవిష్యత్తును కోల్పోకూడదు అని సూచించారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహణ కార్యక్రమాలే ప్రధానమని, వాహనాదారులు ప్రతీ ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని రోడ్డు ప్రమాదాల నుండి దూరంగా ఉండాలని అన్నారు. యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని,

మిగతా 2లో..

ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నిలిస్టుగా వెలుగొందుదాం.
✣ డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
✣ నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305

# జిల్లపల్లి ఫారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ.

(మొదటిపేజీ తరువాయి..)

నాగనాథ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎంఏ అఖిల్ మంగళవారం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఎంఈఓ నాగరాజ్ మాట్లాడుతూ గ్రామంలో ఉద్యమ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఏజెన్సీలు ముందుకు రావడానికి సిద్ధంగా లేరని ఏజెన్సీ వారు గిట్టుబాటు ధర పడకపోవడంతో ఎవరు ముందుకు రావడం లేదని ఆయన గ్రామస్తుల దృష్టికి తీసుకువచ్చారు గ్రామస్తులు జనవరి 26 న మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలు ఎవరు నిర్వహించడం లేదని పలుమార్లు ఫిర్యాదు కూడా వచ్చాయని ఆయన అన్నారు ఈ సందర్భంగా పిల్లలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో పుట్టిన గ్రామానికి ఏదో సహాయ సహకారం అందించేందుకు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ హకీమ్ తన వంతు సహాయాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందిస్తానని ముందుకు వచ్చారు గతంలో నిర్వహిస్తున్న ఏజెన్సీ వారికి నెలకు ఒక్కొక్కరికి 4 వేల చొప్పున ఇద్దరికీ 8 వేల రూపాయలను అందిస్తామన్నారు అదేవిధంగా పిల్లలకు మంచి ఆహారం అందించేందుకు తన వంతు సహాయంగా 19 వేల రూపాయలతో ఆయిల్ పప్పులు కూరగాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించారు ఇక నుంచి పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ఇంత ఖర్చువుతుందో తానే చూసుకుంటానని తెలిపారు గ్రామంలో ముద్దు మీడియం పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ప్రతి నెల 20వేల రూపాయలు తన వంతు సాయంక చెల్లిస్తానని ఆయన ముందుకు వచ్చారు అంతకు గ్రామస్తులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుకుణాకర్, వజహత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫ్, మాజీ ఉపసర్పంచ్ మస్తాన్, అభిబ్, గౌస్, బాబా, ఇస్మాయిల్, యశ్వంత్, ఇబ్రహీం, అస్లీమ్ ఖాన్, జలీల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జడ్పీ చైర్మెన్ విఠల్ రావు

మాక్లూర్, ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 13

గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలని జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు అన్నారు.ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాక్లూర్ మండలం చిన్నాపూర్ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ విఠల్ రావు పాల్గొన్నారు.గ్రామాలలో గల మురికి కాల్వలను శుభ్రంగా ఉంచాలన్నారు.పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు.ఇంటి వద్ద గల నీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తెన్న,ఎంపిడిఓ క్రాంతి,ఎంపీటీసీ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.





# పీ.ఎం విశ్వకర్మ పథకంపై అవగాహనను పెంపొందించాలి

(మొదటిపేజీ తరువాయి..)

ప్రయోజనాలను వివరిస్తూ, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్లో ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. కమ్మరులు, స్వర్ణకారులు, కమ్మరులు, వడ్రంగులు, శిల్పులు, చేతి వృత్తుల వారు, హస్తకళాకారులు వంటి 18 కేటగిరీలలో పని చేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చని అన్నారు. వడ్రంగులు, పడవల తయారీదారులు, కమ్మరులు, తాళాల తయారీదారులు, బంగారం/వెండి ఆభరణాల పని చేసేవారు, శిల్పులు, చర్మకారులు, తాపీ పనివారు, చీపురు తయారీదారులు, రజకులు, దుస్తులు కుట్టే దర్జీలు, చేపల వలలు తయారుచేసే వారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా స్వయం ఉపాధి ఏర్పర్చుకోవాలనుకునే చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఏ కులానికి సంబంధించిన వారైనా సరే, ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 7 రోజుల నుండి 15 రోజుల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని వివరించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడుతుందన్నారు. అంతేకాకుండా వృత్తి పరికరాలు సమకూర్చుకునేందుకు వీలుగా టూల్ కిట్ కోసం 15000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. లబ్దిదారులు నామమాత్రంగా కేవలం ఐదు శాతం వడ్డీపై రుణ సదుపాయం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ.ఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందేలా చొరవ చూపాలని సి.ఎస్.సి కేంద్రాల ఆపరేటర్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులకు కలెక్టర్ హితవు పలికారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. అయితే, గత 5 ఏళ్లలో స్వయం ఉపాధి/వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రుణాలు తీసుకున్న వారు ఈ పథకానికి అర్హులు కాదన్నారు. ముద్ర, స్వనిధి పథకాల లబ్ధిదారులు తమ రుణాలను చెల్లించినట్లైతే ఈ విశ్వకర్మ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వ సర్వీసులో ఉన్న వ్యక్తికి/కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు. ఈ సదస్సులో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎం.ఎస్.ఎం.ఈ అధికారి రాజేష్ యాదవ్, జిల్లా బీ.సీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, ఎస్.సిద్దయ్య, పంచాయతీల కార్యదర్శులు, సి.ఎస్.సి ఆపరేటర్లు, ఔత్సాహిక విశ్వకర్మలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: జిల్లా జడ్జి వెల్లడి

(మొదటిపేజీ తరువాయి..)

చట్టాలను గౌరవించి వాటిని పాటించాలని, రోడ్డు ప్రమాదాలలో ముఖానికి లేదా శరీరానికి బలమైన గాయాలు లేదా ఎముకలు విరిగినప్పుడు సర్జరీ ద్వారా బాగు చేయవచ్చుని, కాని తలకి గాయం అయితే చాలా కష్టం కాబట్టి హెల్మేటు ధరించకుండా అజాగ్రత్తగా వాహనం నడిపి. తమను నమ్ముకున్న తల్లిదండ్రులకు గర్భశోకం రాకుండా చూడాలని తెలియజేశారు. కావున యువత తప్పకుండా వాహనం నడిపేటప్పుడు హెల్మేటు ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అయినా ఎంతో మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని రోడ్డు ప్రమాదాల నివారణకోసం వాహనాదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రధానంగా ద్విచక్ర వాహనాదారులు హెల్మేటు ధరించాలని కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్బెల్టు ధరించాలని, డ్రైవింగ్ చేస్తు సెల్ ఫోన్ మాట్లాడకూడదు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి ప్రాణాలను డాక్టర్లు కాపా డడం జరుగుతుందని, నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం రోడ్డు ప్రమాదాలన వలన దాదాపు 320 మంది మరణిస్తున్నారని 680 మంది క్షతగాత్రులు అవుతున్నారని ప్రతీ సంవత్సరం 320 మంది మరణించడం వలన అట్టి కుటుంబాలు నిరాశ్రయులు అవుతున్నారని, కావున వాహనాదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. మేఘన డెంటల్ కాలేజీ యందు విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ ద్వారా రీజినల్ ట్రాన్స్పోర్టు శాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతీ ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తామని అన్నారు. తదుపరి డాక్టర్ సాయిచంద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ముఖానికి తగిలిన గాయాలకు గాను మేఘన దంత వైద్య కళాశాలలో అతితక్కువ ఖర్చుతో అత్యాధునిక పరి- కరాలతో చికిత్స నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఏ విధంగా జరుగుతున్నాయో అని నృత్య ప్రదర్శన ద్వారా విద్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి హెల్మేట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) శ్రీ ఎస్. జయ్ రామ్, ప్రొబేషనరీ ఐ.పి.యస్ బి. చైతన్య రెడ్డి ట్రాఫిక్ ఎ.సి.పి శ్రీ టి. నారాయణ నిజామాబాద్ ఎ.సి.పి శ్రీ కిరణ్ కుమార్, హెూమ్ గార్డ్సు ఎ.సి.పి శ్రీ పి.అరుణ్ కుమార్, ట్రాఫిక్ సి.ఐ శ్రీ వెంకట్ నారాయణ, ట్రాఫిక్ ఆర్.ఐ శ్రీ సతీష్ డా? కళ్యాణ చక్రవర్తి ( వైస్ ప్రిన్సిపాల్) డాII అమర్నాధ్ ( హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు), డాII ప్రవీణ్ కుమార్ (హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ), డాII శోభారాణి ( ప్రొఫెసర్), డాII సాయిచంద్ ( అసోసియేట్ ప్రొఫెసర్) రమణరావ్ ( ఎ.ఓ), ఐ రాడ్ మేనేజర్ శ్రీ ఎమ్. వర్షా నిహంత్ మొదలగు వారు పాల్గొన్నారు

# మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించండి

## తెలంగాణ చెరుకు రైతుల వేదిక కన్వీనర్ తుల రాజేందర్

నిజామాబాద్, ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి,) :

చెరుకూ ఉ త్పత్తి దారుల సంఘం ,రైతు ఉత్పత్తి దారుల సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం(AIKMS) అధ్వర్యంలో రైతు సదస్సు స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ చెరుకు రైతు వేదిక కన్వీనర్ తుల రాజేందర్ గారు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద పేరు పొందిన బోధన్ చక్కెర ఫ్యాక్టరీ గత పాలకుల తప్పుడు విధానాలు మూలంగానే మూత పడినాయని ఆయన అన్నారు, ఇది ఫ్యాక్టరీకి 16 వేల ఎకరాల విస్తీర్ణ భూమిని నాడు పాలకులు రైతు వ్యతిరేక విధానాల వల్ల ఫ్యాక్టరీ మూతపడడంతో రైతులు ఆ భూములను కోల్పో యారు . సారంగాపూర్ ఎన్సిఎఫ్ సహకార రంగంలో ఉన్న ఏకైక చక్కెర ఫ్యాక్టరీని గత పాలకుల పార్టీల వారు ఆక్రమించుకోవడానికి కుట్రకు పన్నుతున్నారు వీరి కుట్రలకు వ్యతిరేకంగా చెరుకు రైతాంగం




అప్రమత్తంగా ఉండి ఫ్యాక్టరీని కాపాడుకోవాలని ఆయన అన్నారు . ఫ్యాక్టరీలు మూతపడటం వల్ల చెరుకు రైతు కుటుంబాల పరిస్థితి అన్నమో రామచంద్ర లాగా కాలాన్ని వెలదీస్తున్నారు . వీరి పిల్లలు చదువుకు దూరమై మత్తు పదార్థాలకు అలవాటు పడి వీరి బ్రతుకులను నాశనం చేసుకుంటున్నారు . ప్రభుత్వం ఫ్యాక్టరీలను తెరిపించేందుకు సబ్ కమిటీ వేసిందని తక్షణమే సబ్ కమిటీ ఈ ప్రాంత ప్రజల డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీలను తెరిపించాలని ఆయన డిమాండ్ చేశారు . ఫ్యాక్టరీల పునరుద్దీకరణకు రైతులు పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలను తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సదస్సులో ఫ్యాక్టరీలపై ఉన్న అప్పులన్నీ మాఫీ చేసి తక్షణమే తెర్పించాలని సదస్సులో ఏకగ్రీవంగా తీర్మానించారు అనంత రం కమిటీ సమావేశం అయి ఉద్యమ కార్యచరణ రూపొందించు కున్నారు ప్రకటించుకు న్నారు. ఈ సదస్సులో చెరుకు ఉత్పత్తి దారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య , అఖిల భారత రైతు కూలీ సంఘం (AIKMS)జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య , అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి , ఎఫ్ బి ఓ చైర్మన్ పృద్విరాజ్ ,మరియు నాగయ్య, శ్రీనివాసు, వినయ్ కుమార్ ,రైతు నాయకులు బొడ్డ గంగారెడ్డి ,సంతోష్ ,రాజారెడ్డి ,ప్రసాద్ ప్రముఖ కవి ప్రసాద్ ,గంగన్న దాసు ,జెపి గంగాధర్, శ్రీనివాస్ ,మోహన్, రాజేశ్వర్, వంశీ భారతి ,దేవిక, తదితరులు పాల్గొన్నారు .

## అయోధ్య కు బయలుదేరిన బిజెపి నాయకులు



**ముప్కాల్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** ముప్కాల్ మండలానికి చెందిన దాదాపు 20 మంది బిజెపి నాయకులు మంగళవారం అయోధ్య కు బయలుదేరారు. పార్టీ లో కష్టపడ్డ వారికీ రాముని దర్శనం చేసుకోవాలనే ఉదేశ్యం తో పార్టీ వీరందర్నీ ఎంపిక చేసింది. ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్షులు గడ్డం సంతోష్, బిజెవైయం అధ్యక్షులు దినేష్, కల్లు సామి,నల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## "జిల్లా పరిషత్ పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం."




**ముప్కాల్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముప్కాల్ నందు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇందులో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులుగా పాత్ర పోషించి, ఎంతో అలరించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అని భావిభారత పౌరులను తయారుచేయడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమైనది అని అవకాశం ఉంటే ఇదే వృత్తిలో స్థిరపడతామని విద్యార్థులు తెలిపారు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయులుగా బి. స్నేహిత్ విద్యార్థిని PETగా సౌమ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు M.గంగారాం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి సన్మానం



**మెండోరా: ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** మండలంలోని బుస్సాపూర్ లోగల ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు పి. విజయ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఓ. రమేష్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయినీలు శారదా దేవి,విజయ లక్ష్మి,సిఆర్పి బాల్రాజ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ స్మారక క్రీడా పోటీలను విజయవంతం చేయండి



**సిరికొండ, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ని పురస్కరించుకుని నిర్వహించబోయే సంత్ సేవాలాల్ స్మారక క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని బంజారా మండల కమిటీ అధ్యక్షులు లస్కర్ తెలిపారు. మంగళవారం మండల బంజారా భవనం నందు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ లో ప్రభుత్వం బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని 15వ తేదీ అధికారికంగా సెలవు దినంగా ప్రకటించడం చాలా గొప్ప విషయమని, అదే రోజు భోగ్ బండార్ కార్యక్రమం కూడా నిర్వహించుకోవడం సంతోషకరమని ఇందుకుగాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు అనంతరం సంత్ సేవాలాల్ మారక వాలీబాల్ టోర్నమెంట్లు మండలంలోని అన్ని తాండాల యువకులు అన్ని గ్రామాలలో యువకులు పాల్గొనవచ్చు అని ఎందుకు గాను ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని కోరారు ఈరోజు నుండి ఈరోజు నుండి వాలీబాల్ టోర్నమెంట్ ఎంట్రీ ఫీజులు బంజారా భవనం నందు తీసుకోబడతాయని తెలిపారు. మండలంలోని తాండ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షులు లస్కర్, పంది మడుగు రామ్ చందర్, ఉపాధ్యక్షులు భూక్య గణేష్, మాలవత్ చందర్, మలవత్ బాలకిషన్ నాయక్, జరుపుల ప్రతాప్, రామ్ రెడ్డి, బాణావత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఉద్యోగాలు సంపాదించి న ముప్కాల్ వాసులు





**ముప్కాల్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** ముప్కాల్ గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు గురుకుల పాఠశాల లో ఉద్యోగాలు సంపాదించారు. కంచు స్రవంతి కి ఈ మధ్య జరిగిన తెలంగాణ గురుకుల వ్యాయామ ఉపాధ్యాయురాలు పరిక్షలో వ్యాయమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక అయింది. గురుకుల పాఠశాల లో పిడి గా ఉద్యోగం రావడం తో కుటుంబ సభ్యులు సంతోష0 వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన రెంజర్ల రమ్య కు ఈ మధ్య న జరిగిన లైబ్రరియన్ గా ఉద్యోగం సాధించింది. ఇరువురికి ఉద్యోగం రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.

# ముప్కాల్ ఎంపిడిఓ బదిలీ



**ముప్కాల్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** గత నాలుగున్నర సంవత్సరాలుగా ముప్కాల్ ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తూ నేడు మెదక్ జిల్లాకు బదిలీపై వెళ్లడంతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దామోదర్ ను ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణ లో బదిలీలు సర్వ సాధారణం అని, నాలుగు సంవత్సరాలనుండి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఎంపీవో భరత్ చంద్ర, ఎంపీటీసీ సభ్యులు, తాజా మాజీ సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, కార్యాలయ సిబ్బంది,పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ కీ ఎంపికైన కేజీబీవీ విద్యార్థిని

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 13** జాతీయ స్థాయి అథ్లెటిక్స్ కీ మాక్లూర్ కేజీబీవీ విద్యార్థిని ఎంపికయ్యారు. ఈ నెల ఫిబ్రవరి 16,17,18,19 తేదీ లలో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్ పోటీలకు ఎంపిక అయ్యిందని పాఠశాల ప్రత్యేక అధికారిణి ప్రగతి తెలిపారు. కెజిబివి మాక్లూర్ పాఠశాల యందు చదువుతున్న గూగ్లోత్ నిఖిత తండ్రి జి. శ్రీనివాస్ కుమారై గత సంవత్సరం డిసెంబర్ మాసంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ అసోషియేషన్ టోర్న మెంట్లో జరిగిన 600 ల మీటర్ల పరుగు పందెంలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. కెజిబివి ప్రత్యేక అధికారిణి ప్రగతి మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు సంధ్య మరియు ఉపాధ్యాయ బృందం కలిసి అభినందనలు తెలియ జేశారు.



## ఫిబ్రవరి 16సమ్మెను జయప్రదం చెయాలని గొడ ప్రతులు అవిష్కరణ




**బోధన్ ,,,13పిబ్రవరి (పజా జ్యోతి )** పిబ్రవరి 16 న తల పెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని గోడ ప్రతులు ఆవిష్కరణ చేశారు బోధన్ పట్టణంలోని శివాలయం రోడ్ లో గల చందులాల్ కారా?నాలో ఫిబ్రవరి 16 సమ్మెను జయప్రదం చేయాలని గోడ ప్రతులు ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దాల్మల్క పోశెట్టి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 16వ తేదీన జరుగు సమ్మెను జయప్రదం చేయాలని బీడీ కార్మికులను కోరారు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని విమర్శించారు కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని పోశెట్టి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మి ,పద్మ, పోషికల, రాధా మహేశ్వరి ,కవిత, అలేఖ్య వడ్ల అరుణ, లింగమణి తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ డిపో నందు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం



**బోధన్ పిబ్రవరి 13(ప్రజా జ్యోతి ):** మంగళ వారం బోధన్ డిపో నందు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరిగాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ పట్టణ పోలీస్ ACP. కిరణ్ కుమార్ MVI శోభన్ పాల్గొన్నరు . ఈ సందర్భంగా ప్రమాద రహితంగా బస్సులను నడిపిడ్రైవర్లను సన్మానించినారు. అలాగే గత నెల లో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులను ప్రగతి చక్రం అవార్డులతో సన్మానించినారు. ఆర్టీసీ లోని డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్య స్థానాలకు సురక్షితముగా చేరవేస్తున్నారని ACP అన్నరు .మరియు ప్రస్తుత సమాజంలో డ్రైవర్ సోదరులు తప్పకుండా వ్యక్తిగత క్రమశిక్షణ మరియు మరియు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని అయన కొరారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఉధ్యోగులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

**బోధన్ ,ఫిబ్రవరి13:(ప్రజా జ్యోతి)** ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో బోధన్ పట్టణంలోని వ్యాపార, వాణిజ్య వర్గాలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించాలని ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటిసి, ఏఐపీకేఎస్, ఏఐపిఎంఎస్ నాయకులు కోరారు. సమ్మెలో భాగంగా జరిగే ర్యాలీ, బహిరంగ సభ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, శంకర్ గౌడ్, పడాలశంకర్ సీతారాం పాల్గొన్నారు.



# ఒత్తిడికి గురికాకుండా మంచి ఫలితాలను సాధించాలి

## జెడ్పిటిసి మేక విజయ సంతోష్




రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13 : రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మంచి ఫలితాలను సాధించాలని జడ్పిటిసి మేక విజయ సంతోష్ అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష అట్టలను పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా, పరీక్షల సమయంలో మనోధైర్యంతో రాసి మంచి ఫలితాలను సాధించాలన్నారు. మంచి ఫలితాలను సాధించినప్పుడే గురువులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బలరాం, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఆదర్శ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్, ఉపాధ్యాయులు చిన్నప్ప, సుప్పు, జ్యోతి, దాముల, జైనుల్, సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ప్రవీణ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# జిల్లా పల్లి ఫారం గ్రామంలో పారిశుద్ధంపై సమావేశం



కోటగిరి, ఫిబ్రవరి13, ప్రజాజ్యోతి, పోతంగల్ మండలంలోని జిల్లా పల్లి వారం గ్రామంలో పరిశుద్ధం పై అవగాహన కార్యక్రమాన్ని స్పెషల్ అధికారి ఎంఈఓ నాగనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా స్పెషల్ అధికారి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యని గురించి వివరిస్తూ గ్రామంలో ఉన్న మురికి కాలువలు నీరు నిలువ ఉండే ప్రదేశాలు దోమల నివారణకు శుభ్రం చేయించాలని ఆయన సూచించారు తాగునీరు విద్యుత్ దీపాలు అవసరం ఉంటే అక్కడ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు గ్రామానికి చెందిన సేవ నాయకుడు ఎంఏ హకీమ్ స్పెషలాధికారి నాగనాథ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాతో సత్కరించారు గ్రామపంచాయతీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను బహూకరించారు ఈ సందర్భంగా హకీ మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసికట్టు ఉంటే కలుసుకోమని ఆయన వివరించారు గ్రామంలో అవసరానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమీనా బీ శేరు, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి, గ్రామంలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిఖిల్ వాగ్లేపై దాడికి నిరసనగా జర్నలిస్టు సంఘాల ఖండన



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13: దేశవ్యాప్తంగా రోజు రోజుకు బావస్వేచ్ఛా ప్రకటనపై, జర్నలిస్టులపై తీవ్రంగా దాడులు పెరిగాయి. దేశం హిట్లర్ లాంటి ఫాసిజం వైపు ప్రయాణిస్తోంది. అందులో భాగంగానే ప్రముఖ సీనియర్ జర్నలిస్టు నిఖిల్ వాగ్లే, అతని ఇద్దరు సహచరులపై జరిగిన దాడిని దేశవ్యాప్తంగా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. పూణేలో ఫిబ్రవరి 9న "నిర్భయ్ బనో" కార్యక్రమంలో ప్రసంగించేందుకు వాగ్లే వెళ్తుండగా, అడ్వకేట్ అసిమ్ సరోదే, విశ్వంభర్ చౌదరితో కల్సి ఆయన ప్రయాణిస్తున్న కారుపై బీజేపీ ఫాసిస్ట్ గుండాలు దాడి చేసి ఆయన కారును ధ్వంసం చేసిన వార్త తెల్సిందే. ఐతే వాగ్లేపై దాడిని సోమవారం సాయంత్రం ముంబైనగరంలో ప్రెస్ క్లబ్ వద్ద వివిధ మీడియా ప్రతినిధుల సంఘాలు ఖండించాయి. హింసకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఉమెన్స్ ప్రెస్, మరాఠీ ప్రెస్ అసోసియేషన్, బిఎంసి ప్రెస్ సంయుక్తంగా డిమాండ్ చేశాయి. వాగ్లేపై పెట్టిన అభియోగాలను, కేసును తక్షణమే ఉపసంహరించు కోవాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో ప్రముఖ జర్నలిస్టులైన గుర్బీర్ సింగ్, నితిన్ దేశాయ్, కిరణ్ నాయక్, సంజీవ్ సాబ్లే, రోహిత్ మిత్రా, సంజయ్ పరబ్, యువరాజ్ మోహితే, సందీప్ సనప్, ఎస్.ఎం దేశముఖ్, దీపక్ పవార్, కాంగ్రెస్ ముంబై చీఫ్ వర్షా గైక్వాడ్ తదితర్లు బీజేపీ ఫాసిజాన్ని తీవ్రంగా ఖండించారు.

# ఢిల్లీలో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని ఖండించండి.

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13: ఢిల్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన రైతు సంఘాలను పోలీసులు అడ్డుకున్నారు. ఢిల్లీ వైపు వస్తున్న పంజాబ్, హర్యానా రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. రహదారి పొడవునా పోలీసులను మోహరించారు. కేంద్ర బలగాలు రంగంలోకిదిగాయి. దేశంలో రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం, గతంలో ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేసిన సందర్భంగా పోలీసులు పెట్టిన కేసులు ఇట్టివేయాలని, రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం, పోలీసులను మోహరించడంను తీవ్రంగా ఖండిస్తున్నాం. కేంద్రం పోలీస్ బలగాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి.

ముప్పా నాగేశ్వర్ రావు, అధ్యక్షులు
ఆల్గోట్ రవీందర్, ప్రధాన కార్యదర్శి
పౌర హక్కుల సంఘం, ఉమ్మడి నిజామాబాదు జిల్లా.

# డాక్టరేట్ పొందిన అధ్యాపకుడు



మాక్లూర్, ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 13 మాక్లూర్ మండల కేంద్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ అధ్యాపకుడు జాఫర్ డాక్టరేట్ పొందారు."ఎక్సిస్ విసది కే హిందీ కహానీయేమే నౌకరీ పేషవర్గ్ కీ సమస్యయే"అనే అంశంపై పరిశోధన చేశారు. ఇందుకు ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నుండి సోమవారం ఆయనకు డాక్టరేట్ లభించింది. ఈ కార్యక్రమంలో ఆయనకు ఉస్మానియా యూనివర్సిటీ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ ప్రొఫెసార్ మాయాదేవి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు విద్యార్థులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారికి ,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారికి స్వాగత సన్మాన కార్యక్రమాలు



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13: ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మహేష్ కుమార్ గౌడ్ గారు ,ప్రభుత్వ సలహాదారుడిగా నియమింపబడిన తర్వాత మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మొదటిసారి నిజామాబాద్ జిల్లాకు తేదీ 16.2.2024 మధ్యాహ్నం 1:00 గంటలకు వస్తున్న సందర్భంగా వారికి బోర్గం బ్రిడ్జి నుండి జిల్లా కాంగ్రెస్ మరియు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాగత ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ ర్యాలీ బోర్గం బ్రిడ్జి వద్ద ప్రారంభమై పు లాంగ్ మీదుగా ఆర్ ఆర్ చౌరస్తా – నెహ్రూ పార్క్ మీదుగా ప్రగతి నగర్ లోని మున్నురుకపు కళ్యాణ మండపం వరకు వుంటుంది. మున్నురుకపు కళ్యాణ మండపంలో వారికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు ,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు ,అదేవిధంగా మాజీ ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొంటున్నారు.

# శంభుని గుడి ఆలయ ఆవరణలో ఉన్న అన్యమతస్తుల అక్రమ దుకాణాలను వెంటనే తొలగించాలి - పటేల్ ప్రసాద్




నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13: శంభుని గుడి ఆలయము మరియు నీలకంఠేశ్వర ఆలయ ఆవరణలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పటేల్ ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రం అందించారు. ఎన్నో రోజులుగా ఈ విషయంలో ప్రభుత్వం వెతక వైఖరిని అలంబిస్తుందని ఇలాగే కొనసాగితే హిందూ ఆగ్రహానికి గురికాక తప్పదని పటేల్ ప్రసాద్ హెచ్చరించారు ప్రజలకు కష్టం వస్తే దేవుడి దగ్గరకు వెళ్లి చెప్పుకుంటారని కానీ ఇప్పుడు దేవుడికే కష్టం వచ్చింది కాబట్టి స్వయంగా ఆ దేవుడి చేతనే వినతిపత్రం ఇప్పించామని ఇకనైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర విడి కళ్ళు తెరవాలని కోరారు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన మరియు మహిమాన్వితమైన స్వయంభు లింగక్షేత్రము శ్రీ శంబులింగేశ్వర స్వామి దేవాలయం శంభునిగుడిగా ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయము ఎన్నో సంవత్సరాలుగా అన్యమతస్తుల యొక్క ఆగడాల మధ్యన భక్తుల యొక్క రాకపోకలకు నోచుకోకుండా పోతుంది. హిందువులు అతి పవిత్రంగా భావించే దేవాలయ ప్రాంగణం చుట్టూ అన్యమతస్తులు అక్రమంగా దుకాణాలను ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రహరీని అనుకుని ఏర్పాటు చేసిన ఈ దుకాణాలు అక్రమమైనవే కాకుండా ఈ దుకాణాలు రోడ్డును ఆక్రమించి కూడా ఉన్నాయనేది వాస్తవం. ఈ విషయమై హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గత రెండేళ్లుగా నిరంతర పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి గతంలో పోలీసు శాఖ అధికారులు మరియు మున్సిపల్ అధికారులు అక్కడ ఉన్న దుకాణాలను వెంటనే తీయిస్తామని పలుమార్లు హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు తమ మాటను నిలబెట్టుకోలేదు. మా నిరంతర పోరాటాల కారణంగా అక్కడ ఉన్న చెప్పుల దుకాణాలను మాత్రం తొలగించి మిగతా వాటిని అలాగే వదిలేశారు ఈ విషయం చాలా సున్నితమైనది హిందువుల యొక్క ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి మీరు వెంటనే శంభుని గుడిని సందర్శించి ఆలయ ప్రహరీని ఆనుకొని ఏర్పాటుచేసిన దుకాణాలన్నింటినీ వెనువెంటనే తొలగించి దేవాలయ పవిత్రతను కాపాడటం కోసం తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. అంతేకాకుండా మరొక పురాతన దేవాలయమైన శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం యొక్క ఆస్తులు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయి గుడికి సంబంధించిన దేవాలయంలో అక్రమంగా ఇళ్లను నిర్మించి నివసిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసి దేవాలయ స్థలాన్ని తిరిగి దేవాలయానికి అప్పగించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ప్రభుత్వం పట్ల అధికారుల పట్ల పూర్తి విశ్వాసంతో చేస్తున్న ఈ వినతిని వెంటనే పరిష్కరిస్తారని మనస్ఫూర్తిగా నమ్ముతున్నది లేనియెడల హిందూ సమాజం పెద్ద సంఖ్యలో దేవాలయాల్ని దేవుడి ఆస్తుల్ని కాపాడటం కోసం రోడ్డు మీదకి వచ్చి నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అలాంటి స్థితి రాకుండా దేవాలయ ఆస్తులను దేవాలయ పవిత్రతను కాపాడే బాధ్యతను తీసుకొని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఈ రెండు దేవాలయాల అక్రమణాలను వెంటనే తొలగించి దేవుడికి న్యాయం చేయాలని అలాగే హిందూ సమాజానికి అండగా నిలవాలని డిమాండ్ చేస్తున్నట్టు దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పటేల్ ప్రసాద్ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో బంటు రామరాజు, ప్రతాప్, మురారి ,బంటు ప్రవీణ్ ,యోగేష్ ,రాహుల్ ,మనీ ,రవి శ్రీకాంత్, చైతన్య ,తదితరులు పాల్గొన్నారు.